# ఉపోద్ఘాతము

మనము మొదటి శతాబ్దము గూర్చి తెలిసికోడానికి క్రొత్త నిబంధనలోని ప్రతి పుస్తకం మనకు సహాయకరంగా ఉంటుంది, కాని ఈ విషయానికి సంబంధించినంత మేరకు అత్యంత ఆచరణాత్మకమైన పుస్తకాలలో హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక ఒకటై యున్నది.

> ఈ పత్రిక మొదటిగా తమ చేతికందినవారు, ఇంకా ఎక్కువ సౌకర్యవంతమైన గతంలోనికి వెనుదిరుగడానికి లోకంలో అంతకంతకు అధికమవుతూ ఉండిన అస్తవ్యస్తము మరియు శక్తిమంతమైన సాంస్కృతిక ఒత్తిడుల నడుమ, వారు యేసు క్రీస్తునందుంచిన విశ్వాసమును గట్టిగా అంటిపెట్టుకొని యుండటానికి ఎలా, ఎంతగా ప్రయాసపడ్డారో ఇరవైయవ (మరియు ఇరవై ఒకటవ) శతాబ్దములో హెబ్రీయులకు వ్రాయబడిన పత్రికను పఠించు పాఠకులు వారితో కూడ వెంటనే గుర్తిస్తారు.[1]

మనము క్రీస్తునందు కలిగియున్న జీవితానికి పరస్పరం విరుద్ధమైందిగా ఉన్న జీవిత విధానం లోనికి వారు ఆకర్షితులగుచున్నందుకు గల కారణంగా, ఈ రోజుల్లో కొందరు సంస్కృతిని అడ్డంపెట్టుకుంటారు, కాని మనము క్రీస్తునందలి విశ్వాసంలో సుస్థిరుల ముగా నిలిచియుండాలని హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక మనకు పిలుపునిస్తుంది. యేసు, దేవుని కుమారుడై యున్నాడనియు, గనుక సృజింపబడిన సమస్తమునకు ఆయన పైవాడనియు మనము విశ్వసించాలని ఈ పుస్తకం మనలను కోరుతున్నది. ఇందుకోసం యేసు మరణం మరియు శరీర పునరుత్థానంలో నమ్మకం ఉంచాలని అది కోరుతున్నది. ఇంతేగాక, మనలను పరలోకం లోనికి క్షేమంగా చేర్చడానికి మన కొరకు చేయబడిన ఏదో ఒక సంస్కారముపై మనము ఆధారపడకూడదని కూడ అది కోరుతున్నది.

"క్రైస్తవులను క్రీస్తునకు మేకులతో గట్టిగా దిగగొట్టవలెను," అనగా, పాఠకులు వారి పరిస్థితులతో నిమిత్తము లేకుండా వారు క్రీస్తునందు విశ్వసనీయమైనవారుగా నిలిచియుండునట్లు వారిని ప్రోత్సహించడమే, హెబ్రీ పత్రికను వ్రాయడంలో గ్రంథకర్త ప్రధానోద్దేశమై యుండింది (2:1; 3:12; 4:1; 6:1–12; 10:19–25; 12:25). 3:12–15ఎ లో ప్రధాన రచనా వస్తువు మనకు ఇలా తెలియజెప్పబడుతుంది:

> సహోదరులారా, జీవముగల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసములేని దుష్టహృదయము మీలో ఎవనియందైనను ఒకవేళ ఉండునేమో, అని జాగ్రత్తగా చూచుకొనుడి … పాపము వలన కలుగు భ్రమచేత మీలో ఎవడును కఠినపరచబడకుండునట్లు, "నేడు" అనబడు సమయముండగానే, ప్రతి దినము ఒకనికొకడు బుద్ధిచెప్పుకొనుడి.

యేసు క్రీస్తు మన ప్రధాన యాజకుడు, మన కొరకు చేసిన పవిత్రీకరణ కార్యము ద్వారా క్రైస్తవులు దేవుని సమీపించాలని చూపించుట, ఈ పత్రికను రాయడంలో గల మరొక ఉద్దేశమై యున్నది. యేసు క్రీస్తు యాజకత్వానికి మరియు నిబంధనకు సంబంధించిన సిద్ధాంతాలను సవిస్తరంగా వివరించేది, క్రొత్త నిబంధనలోని హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక మాత్రమే. ఈ పత్రిక తన దృష్టినంతా యూదు క్రైస్తవులు క్రీస్తునందు కలిగియుండిన నూతన నిరీక్షణపై కేంద్రీకరించుచున్నది.

ఈ పుస్తకంలోగల సందేశంలో సిద్ధాంతపరమైన తప్పులు ఏ భాగానికది విడదీయబడి వివరించబడుచున్నవి. లేఖనములు సంపూర్ణంగా ప్రేరేపింపబడినవై యున్నవను నైజాన్ని తిరస్కరించువారికి, ఉదాహరణంగా చెప్పుకుంటే, హెబ్రీ పత్రిక ఒక గద్దింపై యున్నది ఎందుకనగా అందులో పాత నిబంధన అంతటి ప్రేరేపణ గూర్చిన ఉన్నతమైన దృక్పథమున్నది. పాత నిబంధన దేవుని చేత సూటిగా మాటలాడబడిందను విషయాన్ని హెబ్రీయులకు 1:5-13 సూచిస్తుంది. గనుక బైబిల్‌ను సరైన రీతిలో అనువదిస్తే, అది దేవుని వాక్కుగానే నిలిచియుంటుందని ఈ విధంగా అది నిరూపిస్తుంది! ఖచ్చితంగా, లేఖనముల ప్రేరేపణ గూర్చి హెబ్రీయులకు వ్రాయబడిన పత్రికలోని ఉన్నతమైన దృష్టికోణాన్ని మించిన ఇతరమైనది ఏదియును బైబిల్‌లో కనుగొనబడజాలదు.

అదే విధంగా, యూదు మతము సంబంధిత దేవాలయముతోపాటు పునఃస్థాపితం చేయబడుతుందనే బోధను మూలగ్రంథ పాఠం దాని ప్రతివాదంతో పడగొట్టేస్తుంది, ఇటువంటి పరిస్థితి “ఎక్కువ మేలైన దాని నుంచి” (అధిక ఆధిక్యత) “తక్కువ మేలైన దానికి” (అల్పమైన దానికి) వెనుదిరుగుట వంటిదవుతుంది. హెబ్రీయులకు 8:13, యూదు మతము యొక్క మతపరమైన రివాజు మరియు దేవాలయము త్వరలోనే నిర్మూలింపబడుతుంది, అది యిక ఎప్పటికీ కనిపించకుండా సమూలంగా అంతరించిపోవుననే అంతర్భావాన్ని ధ్వనిస్తుంది.

ఈ పత్రికలో గల అనేక కీలక పదాలను గుర్తింపవచ్చు. “నిత్యమైన” (5:9-10; 6:2; 9:12-15; 13:20-21) మరియు “శ్రేష్ఠమైన” (1:3-4; 6:9; 7:7, 18-19, 20-22; 8:6; 9:23; 10:34; 11:16, 35, 39-40; 12:24) అనే పదాలు ప్రత్యేకించి ఎక్కువ గమనార్హమైనవిగా ఉన్న రెండు మాటలై యున్నవి. దేవుడు, క్రీస్తు ద్వారా, మన కొరకు “మరి శ్రేష్ఠమైన దానిని” సమకూర్చాడు (11:39-40). వాస్తవం చెప్పుకుంటే, ధర్మశాస్త్రము కంటె “శ్రేష్ఠమైనది,” నూతన నిబంధన, స్పష్టంగా ఇంత వరకును సమకూర్చబడిన దాని కంటె *ఉత్తమమైనదై* యున్నది. “నిత్యమైన స్వాస్థ్యము” గూర్చిన వాగ్దానము ఇయ్యబడి యున్నది! (9:15 చూడుము.)

## గ్రంథకర్త

బైబిలు సంబంధమైన రచయితలు, బహుశా వారి నమ్రతను చూపించడానికి కాబోలు, కొన్ని పర్యాయాలు వారి నామధేయాలను వారి రచనలలో తెలియజెప్పలేదు. సువార్తల నివేదికల రచయితలు మరియు తన పత్రికలలో యోహాను ఈ పనే చేసారు. హెబ్రీయులకు వ్రాయబడిన పత్రికలో కూడ రచయిత పేరు మనకు కనబడకపోడానికి కారణం ఇదే అయియుంటుంది.

ఈ పత్రికకు సంబంధించినంత వరకు రచయిత పేరు అగుపించడం లేదు గనుక, దీనిని అనేకులు రచించడం సాధ్యమేనని ఆరోపింపబడుతుంది. హెబ్రీ పత్రిక రోమా పట్టణ వాస్తవ్యుడైన క్లెమెంతు, సీల, ఫిలిప్పు, లేదా అకుల మరియు ప్రిస్కిల్ల చేత సహితం రాయబడిందని ఉజ్జాయింపుగా తమ అభిప్రాయాన్ని ఏర్పరచుకొనువారు సూచించారు; ఏది ఏమైనా, ఈ పత్రిక రచయితలు అపొల్లో, బర్నబా, లేదా పౌలు అయియుందురని అన్నిటిని మించి అధిక ఒప్పింపును కలిగిస్తున్న నిదర్శనం సూచిస్తుంది.

**అపొల్లో**

ఈ పత్రికను అపొల్లో రచించాడనే సిద్ధాంతం, హెబ్రీ పత్రిక రచయిత మరియు యూదు వేదాంతశాస్త్రవేత్త, అలెగ్జాంద్రియాకు చెందినవాడైన ఫిల్లో జుడెయ్‌యస్ (సుమారుగా క్రీ.పూ. 20 – సుమారుగా క్రీ.శ. 50) చేత ప్రయోగింపబడిన పదముల పోలికలపై ఆధారపడి యున్నది.[2] అపొల్లో, అలెగ్జాంద్రియా వాస్తవ్యుడై యుండెను (అపొస్తలుల కార్యములు 18:24), కాని హెబ్రీ పత్రికతో పోల్చడానికి అతని రచనలు మనకు అందుబాటులో లేవు. ఆధార రహితమైన ఈ వాదం క్రమబద్ధమైనదే అని పరిగణింపబడినట్లయితే, అలెగ్జాంద్రియా వాడైన క్లెమెంతు, దాదాపుగా క్రీ.శ. 200లో రచించినవాడు, ఈ విషయాన్ని పేర్కొనియుండేవాడే అన్నట్టు అగుపిస్తుంది. కాని, దానికి బదులుగా, ఈ పత్రిక గ్రంథకర్త పౌలే అని అతడు తన తుది అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు.[3] ఈ అభిప్రాయం సమర్థింపబడాలని సహేతుకంగా వాదింపబడుతున్నప్పటికిని, హెబ్రీ పత్రికను అపొల్లో రచించాడనే సలహాను రుజువుచేయడానికి ఏ ఆధారమూ లేదు.

**బర్నబా**

ఈ పత్రిక రచయిత బర్నబా అయియుండునని పరిగణించడానికి చరిత్ర సంబంధమైన కొంత సమర్థింపును ఆధారంచేసుకొనవచ్చు. టెర్టుల్లియన్, సుమారు క్రీ.శ. 200 సంవత్సరములో మరణించినవాడు, “బర్నబా పేరుండినది, హెబ్రీయులకు వ్రాయబడిన ఒక పత్రిక” ప్రస్తావించి, ఆ మీదట మనకు గల బైబిల్‌లోని హెబ్రీ పత్రికలో నుంచి ఉదాహరించి చెప్పాడు.[4] ఇతడు లేవీయుడైనందునుబట్టి హెబ్రీ పత్రికను బర్నబా రచించియుండుట సాధ్యమే అని చెప్పుకోడానికి అది కొంత నమ్మికను కలుగజేస్తుంది, ఎందుకనగా హెబ్రీ పత్రిక లేవీయులకు సంబంధించిన కార్యకలాపములతో చాలా ఎక్కువగా వ్యవహరిస్తుంది; కాని ఈ సందర్భంలో కూడ, హెబ్రీ పత్రికతో పోల్చిచూడటానికి అతని చేత రచింపబడిన రచనలు మనకు అందుబాటులో లేవు.

యెరూషలేములోని ఆది సంఘంతో బర్నబా సన్నిహితమైన మరియు స్నేహపూర్వకమైన సంబంధం కలిగియుండెను (అపొస్తలుల కార్యములు 4:36, 37; 11:24, 26–30). అపొస్తలుల కార్యములు 14:14లో, ఈయన “అపొస్తలుడు” అని సంబోధింపబడ్డాడు, అనగా ఆయన సంఘముల, లేదా యెరూషలేములోని సంఘము చేత “వార్తాహరుడు”గా ఇతర ప్రాంతములకు పంపబడినాడని ఖచ్చితంగా అర్థమిస్తుంది.

**పౌలు**

“పౌలు హెబ్రీయులకు వ్రాసిన పత్రికను ఎవరు వ్రాసారు?” అనేది ఆయన చదువుచుండిన సెమినరీలో ఒక స్థిరమైన హాస్యోక్తియైపోయిందని రే సి. స్టెడ్మన్ చెప్పాడు.[5] వర్తమాన కాల పండితులు, ప్రధానంగా, పౌలునకును హెబ్రీ పత్రిక రచింపబడుటకును మధ్య సంబంధం కొంచెమైనా ఉండియుంటుందనే విషయాన్ని కాదంటున్నారు గనుక ఎంతో కొంత గ్రహింపు ప్రకారం, హెబ్రీ పత్రికను పౌలు రచించాడనే ప్రాచీన సాంప్రదాయ ఆరోపింపును పక్కనబెట్టేస్తున్నారు. చరిత్ర సంబంధమైన రుజువు ఎల్లప్పుడు ఆధారపడదగినది కాదు, కాని ఈ పత్రికను పౌలే రచించాడని నమ్మేవారి సాక్ష్యమును మనము కొట్టిపారేయలేము.

*పౌలు యొక్క గ్రంథకర్తృత్వమునకు నిదర్శనము.* తరచుగా ప్రయోగింపబడిన "నిబంధన" అనే పదము, పౌలు సంబంధమైన ఆలోచనల యొక్క ప్రత్యేక లక్షణమై యున్నది (హెబ్రీయులకు 7:20–22; 8:6–10, 13; 9:1, 4, 16, 17; 10:16, 29; 12:24; 13:20–21). "ఒడంబడిక" అని (*diathēkē*) అనువదింపబడిన పదము, అనగా ఒక "ఒప్పందము," ముఖ్యంగా ఒక "వీలునామ" లేక ఒక "నిబంధన" అని అర్థమిచ్చు మాట, పౌలు రచనల్లో తరచుగా కనబడుతుంది (రోమీయులకు 9:4; 11:26, 27; 1 కొరింథీయులకు 11:25; 2 కొరింథీయులకు 3:6, 14; గలతీయులకు 3:15, 17; 4:24; ఎఫెసీయులకు 2:12 చూడుము).

పౌలు యెరూషలేములో ఉన్నప్పుడు యూదులైయుండిన రోమనులకు, హెబ్రీ పత్రికలోని సందేశమును ఒక ప్రసంగంగా అందజేసాడనేది ఒక సిద్ధాంతమై యున్నది. ఆయన రోమా పట్టణం చేరుకున్నప్పుడు, ఈ సందేశాన్ని పౌలు చెప్పుచుండగా లూకా దానిని వ్రాసాడనియు, ప్రచురణ కొరకు లూకా ఈ సందేశానికి మెరుగులు దిద్దాడని కూడ అనుకొనబడుతుంది. "సాధారణంగా ఒక ఉపన్యాసంలో ఉపయోగింపబడునటువంటి గ్రీకు భాషను" ప్రతిధ్వనించుచున్న "సమయము చాలదు" (11:32) అనే మాటలనుబట్టి, అది ఆదిలో ఒక ప్రసంగమై యుండిందనేది సూచింపబడుతుంది.[6] "హెచ్చరిక మాట" (13:22) అనే వ్యక్తీకరణము అపొస్తలుల కార్యములు 13:15లో స్పష్టంగా అదొక ఉపన్యాసమని అర్థమిస్తుంది.[7] అపొస్తలుల కార్యముల పుస్తకములో గల లూకా రచనా శైలి హెబ్రీ పత్రికలో గల రచనా శైలి వలె ఉన్నది, గనుక హెబ్రీ పత్రిక రచింపబడటానికి లూకా పౌలు యొక్క లేఖకుడై ("శాస్త్రి") యుండెనని ఇది సూచిస్తుంది.

పౌలు రోమా పట్టణంలో ఉన్నప్పుడు, హెబ్రీ పత్రికను తన నోటితో చెప్పుతుండగా లూకా రచించుచుండినట్లయితే, రోమా పట్టణంలో దాని ప్రతి ఒకటి ఉండియుంటుందని నమ్మడం సహేతుకమే అవుతుంది. అలాగైతే, ఈ పత్రిక రోమా పట్టణంలో కొంత కాలం అందరికీ సుపరిచితమైనదై యుంటుంది. ఏది ఏమైనా, గ్రంథకర్త ఎవరో రోమా పట్టణ వాస్తవ్యుడైన క్లెమెంతు (సుమారు క్రీ.శ. 96లో రచించినవాడు) ఎరిగియుండినను, అతడీవిషయాన్ని చెప్పలేదు.

హెబ్రీ పత్రిక గ్రంథకర్తృత్వమునకు సంబంధించినంత వరకు, ఇతర సంఘ పితరులు మనకు తెలియజెప్పడానికి ఎంతో ఉండింది:

> అలెగ్జాండ్రియా వాస్తవ్యుడైన క్లెమెంతు (సుమారు క్రీ.శ. 150 – సుమారు క్రీ.శ. 215), మరియు ఒక గ్రీకు వేదాంతశాస్త్రవేత, హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక పౌలు చేత హెబ్రీ భాషలో వ్రాయబడిందనియు, అయితే అది లూకా చేత గ్రీకు భాషలోనికి అనువదింపబడిందనియు ఎంచుచుండెను.[8]
>
> ఓరిగెన్ (సుమారు క్రీ.శ. 185 – సుమారు క్రీ.శ. 254), అతి గొప్ప వేదాంతశాస్త్రవేత్తగా పరిగణింపబడినవాడు మరియు ఆది సంఘంలో బైబిలు పండితుడైనవాడు, పౌలు సందేశం గూర్చి పరిశీలనగా యోచించాడు; కాని మరొకరు దానికి సాహిత్యరూపమిచ్చారని ఆయన నమ్మాడు.[9]
>
> జెరోమ్ (సుమారు క్రీ.శ. 347 – సుమారు క్రీ.శ. 420), ల్యాటిన్ భాషలలో ఉండిన లేఖనాలను అనువదించినవాడు (ఈ అనువాదం పునఃసమీక్షింపబడి, రోమన్ కథోలిక్ సంఘమునకు అధికారపూర్వకమైన మూలగ్రంథంగా అనుకూలించుకొనబడింది

> – ది వల్గేట్), హెబ్రీ పత్రిక రచయిత పౌలేనో కాదో యను సందేహాలను బాగా ఎరిగియుండెను. అట్లయిప్పటికిని, "హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక ప్రాచ్య సంఘముల చేత మాత్రమే కాదు, కాని ఆది నుంచి గ్రీకు భాషలో తమ రచనలు సాగించిన సంఘ రచనయితలందరి చేత పౌలు రచనగా ఎంచబడుతుందని మనము అగీకరించాల్సి ఉన్నదని" ఆయన సెలవిచ్చాడు.[10]

తమ రచనలను గ్రీకు భాషలో సాగించిన సంఘ పితరులందరును హెబ్రీ పత్రికను పౌలే రచించాడని అంగీకరిస్తున్నారని అనుకున్నప్పటికిని, వారి అంగీకారానికి ఆశించినంత ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడకపోవుట వింతైన విషయంగా ఉంటున్నది. రచనలు హెబ్రీ భాషలో చేయబడినప్పుడు గ్రీకు భాష లేదా పదాలు ప్రయోగింపబడుట పౌలు రచనల్లో సాధారణమైన విషయం కాదని వారికి నిస్సందేహంగా తెలియును, గనుక హెబ్రీ పత్రికను పౌలే రచించాడని అంగీకరించడానికి తప్పకుండా ఇతర కారణములు ఉండియుంటాయి.

*హెబ్రీ పత్రిక రచయిత పౌలు అని చెప్పడం గూర్చి వ్యక్తంచేయబడుతున్న ఆక్షేపణలు.* హెబ్రీ పత్రికను పౌలు రచించాడని అంగీకరించడం విషయంలో తెలుపబడుతున్న ఆ యా ఆక్షేపణలను విల్యమ్ లియెనార్డ్ చరిత్రసంబంధమైన, సాహిత్య సంబంధమైన, మరియు సిద్ధాంతపరమైన తరగతులుగా వర్గీకరించాడు.[11]

1. *శైలి.* రచనా శైలిలో గల తేడా ప్రామాణికమైన ఆక్షేణయై యున్నది. శైలికి సంబంధించిన సమస్య గూర్చి లియెనార్డ్ ఇలా వర్ణించాడు,

> హెబ్రీ పత్రిక యొక్క భాష మొత్తానికే పౌలు ప్రమాణానికి మించినదై యున్నది, పదసముదాయం సంపూర్ణమైనదై యున్నది, వాక్య నిర్మాణము ప్రశాంతమైన, సృజనాత్మకమైన క్రమానుసారము చేత వర్ణింపబడుతుంది … భావనాత్మకమైన కదలిక ప్రశాంతంగా ఆలోచించువానిదై యున్నది, అది ఉగ్రమైన అపొస్తలునిది కాదు. అర్థాంతరము లేకపోవుట, వాక్యాలు మధ్య మధ్యలో ఛేదింపబడుట, ప్రశ్నార్థకమైన మార్పులు – ఉదాహరణ "మీరెరుగరా," "అలాగైతే, ఏమందుము?" మొ॥ కనిపించుట వింతైన విధంగా గుర్తింపబడుతున్నాయి. దాని లయ, హెబ్రీ పత్రికను ఒక ప్రత్యేకమైన అందచందాలుగల విషయంగా ఏర్పాటుచేయు హెల్లేనీయులకు సంబంధించిన అలంకారయుక్తమైన పరిపూర్ణతగలదై యున్నది. పత్రిక అంతటిని మొత్తంగా పరిశీలించినప్పుడు అది లేవీయులకు సంబంధించినదిగా అగుపిస్తుంది, కాబట్టి, ఇది పౌలు స్ఫూర్తికి అన్యమైన విషయమై యున్నది.[12]

హెబ్రీ పత్రికలోని అంశం పౌలు పత్రికలకు చాలా భిన్నమైందిగా ఉన్నది గనుక వాస్తవమైన శైలి సంబంధంగా పోల్చడం కష్టంగా ఉన్నది. ఫిలేమోను పత్రికలో, అనగా దీనిని పౌలు వ్రాయలేదని అరుదుగా చెప్పుకొనబడు పత్రికలో గల వాగ్ధాటితో పోల్చినట్లయితే, హెబ్రీ పత్రిక శైలి మరీ అంత తక్కువైందేమీ కాదు. ఇంతేగాక, అది మొదట ఒక ప్రసంగంగా సిద్ధంచేయబడి ఆ తరువాత లిఖింపబడినదైనట్లయితే, అతడు ప్రసంగించునప్పుడు శ్రోతల సావధానమును ఎలా ఆకర్షించాలో ప్రసంగీకుడు బాగా తెలిసినవాడై యుండెనని దాదాపుగా పద్య రూపంలో ఉన్న పదాలు చూపిస్తున్నాయి. థామస్ జి. లాంగ్ ఈ దృశ్యాన్ని ఇలా నివేదిస్తున్నాడు:

> పత్రిక నంతటిని గమనిస్తుంటే అది ఎలా ఉందంటే, తన ప్రసంగాన్ని సిద్ధంచేసుకున్న ప్రసంగీకుడు తన ప్రసంగానికి సంబంధించిన నోట్స్‌ను ప్రసంగ వేదిక మీద ఎక్కడో ఒక

చోట పరచుకొని, సమానవేశమైయున్న శ్రోతల వైపు ఒకసారి పారజూచి, నాటకీయమైన ఉత్కంఠముతో ఒక క్షణమాగి, ఆ తరువాత, మానవుని గుండె దాని తాళగతిని తప్పిపోకుండా కొట్టుకొనుచుండు రీతిలో వినసొంపైన సోయగంతోను, లయబద్ధంగాను తన ప్రసంగాన్ని మొదలుపెట్టుచున్నట్టు ఉన్నది: "*Polymeros kai polytropos palai* ..." ("పూర్వ కాలమందు పాటింపబడినట్టు, అనేక చిన్న చిన్న విషయాలుగాను, అనేక విధాలుగాను ... ," 1:1).[13]

ఫిలేమోను మరియు ఫిలిప్పీయులకు వ్రాయబడిన పత్రికలను మదింపు చేస్తూ, హెబ్రీ పత్రికలో విశిష్టమైన రూపంలో నున్న అదే మూల పదాలను పౌలు ప్రయెగించాడని లియెనార్డ్ చూపించాడు.[14] కొన్ని నిర్మాణములు తన పదసముదాయానికి పూర్తిగా నూతనమైనవై యున్నట్టు అగుపించవచ్చు, కాని పౌలు తలంపులకు అది అసాధ్యమైనదై యుండవచ్చునని అనుకోడానికి హెబ్రీ పత్రికలో ప్రయెగింపబడినది ఏ పదమూ లేదు.

2. *అపొస్తలత్వము.* "ప్రభువు బోధించుట చేత ఆరంభమై, ... వినినవారిచేత మనకు దృఢపరచబడెను" అనే వాక్యం ఆధారంగా, పౌలు ఇతర అపొస్తలుల వలెనే యేసును తన కళ్లారా చూచిన ప్రత్యక్ష సాక్షి కాదనునది మరొక సర్వసామాన్యమైన ఆక్షేపణయై యున్నది. ఏది ఏమైనా, పౌలు అప్పుడప్పుడు తనను తాను తన పాఠకులతో కూడ గుర్తించుకున్నాడనేది కూడ వాస్తవమే. ఉదా॥ ఎఫెసీయులకు 2:3లో, పౌలు తనను తాను ఎఫెస్సీ పట్టణంలోని పాపులతో గుర్తించుకున్నాడు; కాని కచ్చితంగా, నీతిమంతుడైన ఒక యూదుడుగా, ఈ వాక్యంలో వర్ణింపబడిన విధంగా పౌలు ప్రవర్తించలేదు.

అలాగైతే, హెబ్రీయులకు వ్రాయబడిన ఆశ్చర్యమునుగొలుపు ఈ పత్రిక తొల్దొలుత పౌలు చేత సిద్ధంచేయబడి ఒక ప్రసంగంగా వినిపింపబడి, ఆ మీదట ఆ నోట్స్‌ను ఆధారం చేసుకుంటూ మరొక ప్రతిగా మరొకరి చేత (బహుశా లూకా అయియుంటాడు) లిఖింపబడుట సాధ్యమే. ఈ పని పౌలు ఆమెదంతోనే చేయబడి యుంటుంది – లేదా అది ఆయన మరణానంతరం వ్రాయబడినట్లయితే, పౌలు ఆమోదం లేకుండానే మరొక ప్రతిగా వ్రాయబడి యుంటుంది.

## తేదీ

హెబ్రీ పత్రికలోని ప్రసిద్ధమైన తొలి ఉల్లేఖనము రోమా పట్టణమునకు చెందిన క్లెమెంతు నుంచి క్రీ.శ. 96లో తీసికొనబడింది.[15] అనేక ఇతర అభిప్రాయాలు సహితం ఈ పత్రిక రచింపబడిన తేదీని యెరూషలేము దేవాలయము నాశనము చేయబడక మునుపటి తేదీ, క్రీ.శ. 70గా సూచిస్తాయి.

1. యెరూషలేము దేవాలయము పతనమైన విషయం పేర్కొనబడలేదు, గనుక అప్పటికి ఈ పట్టణము ఇంకా పతనం కాలేదని అర్ధమవుతుంది.

2. యాజకుల పనుల సందర్భంలో, వ్యాకరణ సంబంధమైన వర్తమానకాలము ప్రయెగింపబడింది, అనగా హెబ్రీ పత్రిక వ్రాయబడుచుండిన సమయంలో యాజకులు తమ పనులను నిర్వహించుచుండిరని ఇది సూచిస్తుంది. అయితే క్రీ.శ. 70లో దేవాలయము నాశనమగుటతో దేవాలయమునకు సంబంధించిన కార్యకలాపములన్నియు ఎప్పటికీ నిలిచిపోయాయి. డేవిడ్ ఏ. ఫియెన్సి ఇలా చెప్పుతున్నాడు,

> యెరూషలేము పట్టణము మరియు దేవాలయము నాశనము చేయబడిన విషయాన్ని – ఆలయములో జరిపింపబడుచుండిన ఆరాధనలు రద్దుచేయబడుట గూర్చి ఆయన చేయుచుండిన తర్కమును మరింత బలపర్చునదైన ఒక సంఘటన (హెబ్రీ 9 మరియు 10 చూడుము) – హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక పేర్కొనడం లేదు, గనుక ఈ పత్రిక క్రీ.శ. 70కి ముందుగా వ్రాయబడియుంటుంది ... సుమారు క్రీ.శ. 64లో వ్రాయబడియుండవచ్చు.[16]

3. "శిబిరము వెలుపలికి ... వెళ్లుట" (13:13) గూర్చిన మందలింపు అది యెరూషలేమునకు సంబంధించిన సంగతియై యూదా మతము గూర్చి విశదంగా ఉదహరించి చెప్పబడిన విషయమై యున్నది. పొంచియుండిన దుర్విధిని గూర్చిన ప్రవచనముల దృష్ట్యా (మత్తయి 24; మార్కు 13; లూకా 21:7–28 ఆధారంగా) యూదయ వాసులకు ఈ పదజాలము ప్రాముఖ్యమైన అర్థాన్నిచ్చియుంటుంది. "నిలువరమైన పట్టణము ... లేదు" (13:14) అనే గమనింపు సమీపించుచుండిన యెరూషలేము పట్టణము యొక్క నాశనమును గూర్చిన పరోక్షమైన సూచనయై యుండవచ్చు. ప్రాచీన పద్ధతి "అదృశ్యమగుటకు" సిద్ధంగా ఉండిందనే విషయం స్పష్టంగా చెప్పబడి యున్నది (8:13). 13:11లో, యాజకుడర్పించు బల్యర్పణ వర్తమానకాల సంస్కారవిధియై యున్నదని చెప్పబడింది. అలాగైతే హెబ్రీ పత్రిక వ్రాయబడిన తేదీ, క్రీ.శ. 70కి ముందటి తేదీయై యుండాలి.

4. 10:32లో పేర్కొనబడిన శ్రమ క్రీ.శ. 65 మరియు ఆ తరువాత నీరో చక్రవర్తి రోమా పట్టణమును పరిపాలించుచుండిన సమయంలో సంభవించినదై యుండదు. క్రీ.శ. తొలి 50లలోని క్లౌదియ పరిపాలనలో యూదులు రోమా పట్టణంలో నుంచి బహిష్కృతులుగా చేయబడిన సమయం సహితం "పూర్వపు దినములు" అయియున్నట్టు అగుపించుట లేదు. అలాగైతే 10:32లో పేర్కొనబడిన శ్రమ ఈ రెండు తేదీలకు ఎంతో కాలం ముందుగానే సంభవించి యుండవచ్చు.

క్రీ.శ. 63–64 నాటి తేదీని సహేతుకంగా అంగీకరించవచ్చు, కాని హెబ్రీ పత్రిక క్రీ.శ. 70 నాటికి సమీప దినములలో వ్రాయబడియుండవచ్చు.

## గ్రహీతలు

ఈ పత్రిక గ్రహీతలు ఎవరై యుండిరో కచ్చితంగా చెప్పగలుగుట హెబ్రీ పత్రిక రచింపబడిన తేదీతో ముడిపడి యున్న మరొక కష్టమై యున్నది. క్రొత్త నిబంధనలోని ఈ పుస్తకమునకు సంబంధించిన అత్యంత ప్రాచీనమైన చేతి రాత ప్రతి, **పి**[46] "హెబ్రీయులకు" అనే స్మారక చిహ్నమును కలిగియున్నది. సుమారు క్రీ.శ. 200 మొదలుకొని, మనకు అందుబాటులో నున్న ప్రాచీన చేతి రాత ప్రతులు ఇదే శీర్షికను కలిగియున్నవి. బహుశా రెండవ శతాబ్దము ముగింపులో, క్రొత్త నిబంధన ప్రామాణిక గ్రంథంలోని పుస్తకములన్నియు ఒక్క సేకరింపుగా కూర్చబడినప్పుడు ఈ శీర్షిక చేర్చబడియుండవచ్చు. ఏది ఏమైనా, ఇదే శీర్షిక ప్రాథమికమైన స్వహస్తలిఖిత ప్రతిపై లేకుండిందని కచ్చితంగా అనుకొనడానికి బలవంతం చేసే హేతువేదియును లేదు, గనుక ఈ పత్రిక ఇతరమైన చిరునామా ఏదైనను కలిగియుండిందని చెప్పడానికి తగు రుజువు లేదు.

మొదటి శతాబ్దములో, "హెబ్రీయులు" అనే పదము, పుట్టుకతో పాలస్తీనా

వాస్తవ్యులైయుండిన వారు ఇతరమైన ఆ యా చోట్ల జన్మించినవారికి భిన్నమైనవారై యున్నారని సూచించింది (అపొస్తలుల కార్యములు 6:1). ఇది స్థానిక ఇశ్రాయేలీయుని సూచించు ఆధునిక పదమునకు - "సబ్ర" - సమానమైనదై యున్నది. అటుతరువాత, హెబ్రీయులు, "యూదులు" అని పిలువబడుచూ, యెహాను సువార్తలో వారు ఇలాగే సంబోధింపబడ్డారు. ఏది ఏమైనా, యెహాను సువార్తలోని పదము, "యూదయ నుంచి వచ్చినవాడు" అని అర్థమిస్తుంది, యూదయ వాస్తవ్యుడని ఇది సూచిస్తుంది, అన్నట్టు ఇది గలిలయకు చెందినవారై యుండి యేసునందు విశ్వసించినవారిని తారతమ్యంగా సూచించింది.

ఈ పత్రిక గ్రహీతలుండిన స్థలం ఊహతోకూడిన ప్రతిపాదనయై యుంటుంది, కాని మూల గ్రంథ పాఠములో గల ఆలోచనల ఆధారంగా కొన్ని భావములను ఏర్పరచుకొనవచ్చు. హెబ్రీ పత్రిక గ్రంథకర్త పాఠకులకు సుపరిచితుడై యుండెనని 13వ అధ్యాయం విశదం చేస్తుంది (13:19, 23). పూర్వము వారనుభవించిన శ్రమలను (10:32) మరియు వారు తమ ఆస్తిపాస్తులను కోల్పోయిన తీరును (10:33, 34) ఆయన ఎరిగియుండెను, కాని (యాకోబు చేసినట్లుగా; 12:2) తమ ప్రాణముల నర్పింపలేదు లేదా తమ సొంత వారిని కోల్పోయిన అనుభవాలు వారికి లేవను విషయాన్ని కూడా ఆయన ఎరిగియుండెను. "రక్తము కారునంతగా" అనే మాటలు (12:4) యూదయలో అంతకు పూర్వముండిన తరమును సూచింపవచ్చు. ఈ వాస్తవము అపొస్తలుల కార్యములు 8:1-4 మరియు 9:1, 2నకు తరువాత తరమువారై యూదయకు చెందియుండిన క్రైస్తవులను, మరియు ముఖ్యంగా విశ్వాసముంచిన యాజకుల గుంపును సూచింపవచ్చు.

### రోమా పట్టణంలోని యూదు క్రైస్తవులు

హెబ్రీ పత్రిక గ్రహీతలు తిమోతిని వ్యక్తిగతంగా ఎరిగియుండిరి (13:23), గనుక తిమోతి పేరు పేర్కొనబడినందువలన, ఈ పత్రిక రోమీయులై యుండిన ఒక గుంపువారికి సంబోధింపబడిందని కొందరు భావింపవచ్చు. అతడు ఆ సంఘ సభ్యులకు సుపరిచితుడై యుండెనని స్పష్టమవుతుంది. ఏది ఏమైనా, అతడు పాలస్తీనా వాస్తవ్యులైయుండిన యూదులకును సుపరిచితుడే (అపొస్తలుల కార్యములు 20:4; 21:3, 8, 15 చూడుము).

క్లెమెంతు యొద్ద రోమా పట్టణంలో హెబ్రీ పత్రికకు సంబంధించిన ఒక ప్రతి ఉండింది, మరియు అతడు దానిలో నుంచి ఉల్లేఖించి చెప్పాడు, గనుక ఈ పత్రిక రోమ పట్టణవాసులై క్రీస్తునందు విశ్వాసముంచిన ఒక గుంపునకు సుమారు క్రీ.శ. 80లో వ్రాయబడిందని సైమన్ జే. కిస్టెమేకర్ ప్రతిపాదిస్తున్నాడు. నిశ్చయంగా, ఈ పత్రిక యూదయ ప్రాంతములోని ఒక ప్రదేశవాసులకు వ్రాయబడి యుండినట్లయితే దేవాలయములో అర్పింపబడిన బల్యర్పణల సూచన ఎక్కువ అర్థసహితమైనదగుచున్నప్పటికిని, రోమా పట్టణంలోని యూదులైన క్రైస్తవులు ఈ పత్రికలో వ్రాయబడిన సంగతుల ద్వారా బహు గొప్పగా ప్రయోజనం పొందియుందురు.

ఎవరైనాగాని ఈ పత్రిక గ్రహితలు రోమీయులై యున్నారని తర్కించినట్లయితే, 10:24-25లో గల మాటలు త్వరలో సంభవింపనై యుండిన నీరో చక్రవర్తి కాలమునాటి హింసలను సూచింపవచ్చునని అతడు జ్ఞాపకముంచుకొనవలెను; ఆ హింస ఇదే

అయినట్లయితే, ఈ పత్రిక క్రీ.శ. 63-64 తేదీలలో వ్రాయబడిందని చెప్పుకొనవలసి యుంటుంది.[17] ఆ హింస ఇది కానట్లయితే, ఈ పత్రిక క్రీ.శ. 80లలో లేదా తొలి 90లలో, అనగా డొమీషియన్ పరిపాలనలో సంభవించిన హింసలు తీవ్రతరము దాల్చుటకు కొద్ది కాలమునకు ముందు, రచింపబడి యుండునని చెప్పుకొనాల్సి యుంటుంది. విషయం ఇదైనట్లయితే, ఈ పత్రిక రచింపబడిన తేదీకి తరువాతి తేదీ కిస్టెమేకర్ సూచించిన 80లలో, సాధ్యమైనదవుతుంది.

ఏది ఏమైనా, ఈ పత్రిక రోమీయులకు సంబోధింపబడిందని రుజువుచేయబడనట్లయితే, కిస్తెమేకర్ తర్కిస్తున్న తేదీకి వాస్తవంగా ఎటువంటి ధారమైనను ఉండదు "ఇటలీవారు మీకు వందనములు చెప్పుచున్నారు" అనే మాటలను "ఇటలీ దేశములో నున్నవారు మీకు వందనములు తెలియనంపుతున్నారు" అని అర్థమిచ్చునట్లు అనువదింపవచ్చుననే విషయాన్ని సహితం ఆయన సమ్మతించాడు (13:24).[18] ఇటి సాధ్యత, ఈ పత్రిక రోమనులకు సంబోధింపబడినదను అతని ప్రతివాదమును బలహీనపర్చుచున్నది.

హెబ్రీ పత్రిక రోమా పట్టణంలోని సంఘ సభ్యులకు లేదా గృహ కూడికకు (సంఘమునకు) వ్రాయబడినట్లయితే 13:24లోని మాటలను, "ఇటలీ నుంచి వచ్చినవారు మీకు వందనములు చెప్పుచున్నారని" అనువదించాల్సి వుంటుంది[19] (NASB). ఇలా వ్యక్తంచేయబడుతున్న మాటలు అస్పష్టంగా ఉన్నందువలన, "ఇటలీకి చెందినవారు" అని అవి తరచుగా అనువదింపబడినట్లు (KJV; ASV), ఆ మాటల తాత్పర్యం ఇదే అయియుండవచ్చు. "ఇటలీకి చెందినవారు" అనగా ఇటలీ నుంచి వచ్చిన గ్రంథకర్త ఈ పత్రికను వ్రాయుచుండినప్పుడు ఎచ్చటెచ్చట ఉండెనో ఆ యా స్థలములందు అతనితో కూడ ఉండిన ఒక చిన్న గుంపువారని అర్థమిస్తుందని బ్రూక్స్ ఫాస్ వెస్ట్‌కోట్ట్ నమ్ముతున్నాడు.[20]

**అన్యమత ప్రవేశము చేసిన యాజకులు**

ఈ "హెచ్చరిక మాట" (13:22) అన్యమత ప్రవేశము చేసిన యాజకులకు (అపొస్తలుల కార్యములు 6:7లో పేర్కొబడినటువంటి వారికి) వ్రాయబడి యుంటుంది. ఏది ఏమైనా, ఈ గ్రహీతలు వారి హృదయాల్లో యూదా మతమును అవలంబించడానికి మెల్ల మెల్లగా దిగజారిపోవుచుండిరి, అటువంటివారికి ఈ పరిస్థితి ఒక స్వాభావిక ఉన్ముఖతయై యుంటుంది.[21] హెబ్రీయులు కలిగియుండిన యాజకత్వ స్వభావము అనేక మంది అన్యజనులకు, అనేక మంది క్రైస్తవులకు అయియున్నట్టుగానే, పాక్షికంగా అర్థంకానిదై యుండవచ్చు; కాని అది విశ్వసించుచుండిన యాజక సమూహానికి సూటిగా వర్తింపజేయబడి యుండవచ్చు. ఈ పత్రికలోని విషయాలు మరియు అది రచింపడిన సముచితమైన సమయం వారికి చాలా చాలా ప్రాముఖ్యమైనదై యుంటుంది – ఏలయనగా వారి జీవితాలేగాక, వారి ఆత్మలు సహితం దానిపైనే ఆధారపడియుండినవి. యేసు మన "ప్రధాన యాజకుడై యున్నాడనే" ప్రత్యేకమైన ఈ ప్రత్యక్షత వారి మనస్సుల్లో బలమైన ముద్రవేసియుంటుంది (హెబ్రీయులకు 4:15, 16; 8:1).

**యెరూషలేము మరియు పాలస్తీనా**

హెబ్రీ పత్రిక యెరూషలేము మరియు పాలస్తీనాలోని క్రైస్తవులైన యూదులకు

రచింపబడిందనే విషయం సాధ్యమే. గ్రహీతలు "యెరూషలేము మరియు పాలస్తీనాలో ఉన్నవారని" మొట్టమొదట క్రిసొస్తమ్ (347-407 సంవత్సరాల్లో) హెబ్రీ పత్రికపై రచించిన తన సుదీర్ఘ నీతిబోధక ఉపన్యాసంలోని ఉపోద్ఘాతంలో పేర్కొన్నాడు.[22] మృత సముద్రపు వ్రాత ప్రతుల చుట్టలు కనుగొనబడటంతో ఈ పత్రిక పాఠకులు ఆ ప్రదేశమునకే చెందినవారై యుందురనే విషయం మరింత బట్టబయలయ్యింది, మరియు గ్రహీతలు యాజక సమూహమునకు చెందినవారై యుందురను అభిప్రాయాన్ని కూడ కొందరు పండితులు అంగీకరించుటకు దోహదపడింది.

యెరూషలేము పట్టణంలోని సంఘ సభ్యులు ఈ పత్రిక గ్రహీతలై యుండవచ్చుననేది సాధ్యమే, ఎందుకనగా వారు తమ నాయకుల యెడల తగిన మర్యాద ప్రదర్శింపవలెనని వారు విన్నవించుకొనబడ్డారు, ప్రత్యేకంగా సంబోధింపబడ్డారు (13:17, 24). గ్రహీతలు, యూదులు మరియు అన్యజనులు మిళితమై యుండిన సంఘమని చెప్పుకోడానికి ఏ సూచనయైనను లేదు.[23] హేడ్రియన్ ఆధ్వర్యములో (క్రీ.శ. 132-135) తిరుగుబాటు చర్య చేపట్టబడినంత వరకు, యెరూషలేములోని సంఘ సభ్యులంతా పూర్తిగా హెబ్రీయులే అయుండిరని యూసిబియస్ ఘోషించాడు.[24]

హెబ్రీ పత్రిక రచింపబడుటలో ప్రయోగింపబడిన ఉన్నతమైన గ్రీకు భాషా నాణ్యత దృష్ట్యా గ్రహీతలు పాలస్తీనా వాస్తవ్యులై యుందురనే దృష్టికోణాన్ని ఫియెన్సె ఆక్షేపించాడు. గ్రీకు భాష, ఆ ప్రాంతములో ఉండిన క్రైస్తవులకు, "ద్వితీయ శ్రేణికి చెందిన భాషయై యుండింది మరియు అనేకులకు అది తెలిసియుండలేదు లేదా కొంత మేరకే పైపైన తెలిసియుండింది."[25] అయినా, గ్రహీతలు యాజకులై యుండినట్లయితే, వారు ప్రజలకు ఉపదేశించుచుండినవారై యుండిరి గనుక గ్రీకు భాషలో ఎదురగు జటిలతలతో సుపరిచితులై యుందురు. ఇంతేగాక, ఒక క్రొత్త భాషను చక్కగా వ్రాయగల నిపుణత కంటె, అదే భాషను పఠించడం మరియు అవగాహనకు తెచ్చుకొనబడంలోని నిపుణత శీఘ్రముగా అబ్బుతుంది, గనుక వారు హెబ్రీ పత్రికను సులభంగా గ్రహించి యుందురు.

యూదయ వాసులు యేసు ప్రభువు బోధలు వినలేదు, సరికదా ఆయనను చూడనూ లేదు గనుక వారు తొలి పాఠకులు కాదని తర్కించడానికి హెబ్రీయులకు 2:3 ఉపయెగించుకొనబడింది. ఎఫెసీయులకు 2:3లో వలె, రచయిత తనను తాను తన పాఠకులతో కూడ గుర్తించుకోడానికి ఇది మరొక ఉదాహరణమై యుండగలదు. హెబ్రీ పత్రిక క్రీ.శ. 63 లేదా 64లో వ్రాయబడిందని చెప్పుకొనడం నిశ్చయంగా చాలా ఆలస్యమైన తేదీ అవుతుంది ఎందుకనగా అప్పటికే ఆది సంఘ నాయకులలో అనేకులు స్వర్గవాసులై యుందురు (13:7లోని భూత కాలమును గమనించండి).

హెబ్రీ పత్రిక యూదయ వాసులకు వ్రాయబడిందను తర్కము యొక్క క్రమబద్ధత, ఒకడు హెబ్రీయులకు 10:24-25ను గూర్చి తెలియజెప్పు అర్థవివరణపై ఆధారపడి యుంటుంది. మూల గ్రంథ పాఠములోని పద సమూదాయ ప్రయెగముతోను యేసు పలికిన ప్రవచన వాక్కులతోను (మత్తయి 24; మార్కు 13; లూకా 21) పొందికగా ఉండటానికి, "ఆ దినము సమీపించుట" అనే పదజాలమును వేలాది మంది యూదులు శ్రమనొందిన "దినము"గా అర్థంచేసికొనవలెను. ఈ శ్రమ క్రీ.శ. 70లో యెరూషలేము పతనమగుట మరియు దేవాలయము విధ్వంసము చేయబడిన సంఘటనతో కూడ సంభవించింది.

అనారోగ్యమును లేదా గాయమును సూచించు శరీర సంబంధమైన సంకేతములు ఏవియు లేనట్లయితే, తన మరణము ఆసన్నమగుచున్నదని ఒకడు "అర్థంచేసికొనలేని" రీతినే, క్రీస్తు రాకడ సమయాన్ని సూచించు సంకేతములు లేనట్లయితే, వాడు ఆయన రెండవ రాకడను "అర్థంచేసికొనలేడు." మత్తయి 24, మార్కు 13, మరియు లూకా 21లో యేసు సూచించిన సంకేతాలు యెరూషలేము పతనమును సూచించాయి, కాని యుగాంతమును కాదు. ఈ వాక్య భాగాల్లోని యేసు సూచించిన సంకేతాలు యెరూషలేము పతనమవుతుందని ముందుగానే తెలియజెప్పుచుండినవి, క్రీ.శ. 66–70లలో అవి నెరవేరిన విధానమునుబట్టి గుర్తింపబడవచ్చు.

యెరూషలేము పతనము గూర్చి యేసు సూచించిన సంతేతములకు తారతమ్యంగా, వెనువెంటనే ఆయన తన రెండవ రాకడ గూర్చి పేర్కొంటూ, "అయితే ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే యెరుగును గాని, యే మనుష్యుడైనను పరలోకమందలి దూతలైనను ... ఎరుగరని" సెలవిచ్చాడు (మత్తయి 24:36). ఆయన రెండవ రాకడను సూచించునవి ఏ సంకేతాలు లేవు విశేషంగా, పేర్కొనబడిన సంకేతాలన్నీ పూర్తిగా క్రీ.శ. 70లో యెరూషలేము నాశనమునకు దారి తీసిన మరియు అది నాశనమయిన సంఘటనలకు అన్వయింపబడినవై యుండినవి.[26] యూదయలోని పరిశుద్ధులకు, అనగా రోమా పట్టణంలో లేదా మరొక చోట ఉండినవారికి బదులుగా, హెబ్రీ పత్రిక యొక్క తొలి గ్రహీతలై యుండినవారికి, వ్రాయబడిన వాక్యభాగము యొక్క అర్థాన్ని ఈ అర్థవివరణ గొప్పగా హెచ్చిస్తుంది.

అలాగైతే, ఈ పత్రిక యూదయ వాసుల కొరకు, ఉద్దేశింపబడిందనునది శ్రేష్ఠమైన ముగింపవుతుందని అగుపిస్తుంది, అచ్చట అది అత్యావశ్యకమైనదై యుండింది మరియు యెరూషలేము పతనము గూర్చి క్రీస్తు సెలవిచ్చిన అదివరకటి ప్రవచన వాక్కులను తన పాఠకులకు గుర్తుచేయడానికి ఖచ్చితంగా ఉపయోగింపబడునదై యుండింది. యెరూషలేము పట్టణము నాశనమగు సమయం ఆసన్నమగుచుండిన కొలది, వారు ఆ పట్టణమును విడిచి తమ ప్రాణాలను దక్కించుకోడానికి పారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడనై యుండినప్పటికిని, వారు విశ్వసనీయమైనవారై యుండునట్లు ఈ మందలింపులు వారికి సహాయకరంగా ఉంటాయి. హెబ్రీ పత్రిక వ్రాయబడిన తేదీ, క్రీ.శ. 70 నాటి కొద్ది కాలమునకు క్రిందటి కాలమై యుంటుందని అగుపిస్తుంది. అప్పటికి యెరూషలేము దేవాలయము ఇంకను నాశనము చేయబడలేదు కాని నాశనము చేయబడనై యుండింది.

హెబ్రీ పత్రిక, కల్పితంగా అసలైన "యూదులు" మొదటి శతాబ్దములోని ఏడవ దశాబ్దము మధ్య కాలంలో కూడ నివసించుచుండిన ప్రాంతముల కొరకు ఉద్దేశింపబడినదై యుంటుంది. ఎఫ్. ఎఫ్. బ్రూస్ ఇలా సెలవిస్తున్నాడు, "ప్రస్తుతము మనమెరిగియున్న పరిస్థితులలో ఈ పత్రిక నిశ్చయంగా ఎవరికి, ఎచ్చటికి పంపబడవలెనని ఉద్దేశింపబడిందో చెప్పడం సాధ్యం కాదు, మరియు అదృష్టవశాత్తు దానికి సంబంధించిన భాష్యము ఎక్కువ శాతం ఈ ప్రశ్నపై ఆధారపడని అంశమై యున్నది."[27]

## హెబ్రీ పత్రిక ప్రామాణికత

గ్రంథకర్తృత్వమునకు సంబంధించిన ప్రశ్న, పత్రిక ప్రామాణికతపై దాని ప్రభావం చూపిస్తూ, "హెబ్రీ పత్రిక బైబిలుకు సంబంధించినదేనా? అది నిజముగా 'లేఖనమై' యున్నదా?" అని ప్రశ్నిస్తుంది. క్రీ.శ. తొలి మూడు శతాబ్దముల కాలంలో, ప్రామాణిక గ్రంథంలోని ఈ పత్రిక స్థానం, ప్రాచ్య ప్రాంతంలో అంగీకరింపబడనిది కాదు. యూసిబియస్ (263–339 సం॥ల కాలములో) ఈ పత్రికను ఆమోదింపబడిన రచనలతో పాటు ఉంచాడు, కాని వాటి ప్రేరేపణ ప్రశ్నార్థకమైనదై యుండిన గ్రంథాలలో కూడ ఉంచాడు.[28]

పాశ్చాత్య ప్రాంత రోమా పట్టణంలోని క్లెమెంతు హెబ్రీ పత్రికను ఒక ప్రామాణిక గ్రంథంగా అంగీకరించాడు. ఈ పత్రిక పౌలు చేత వ్రాయబడిందని ఆయన నమ్మాడు గనుకనే ఆయన దీనిని అంగీకరించాడని ఒకడు చెప్పవచ్చు. పోలికార్ప్, ఈయన కూడ పాశ్చాత్య ప్రాంతపువాడే, సుమారు క్రీ.శ. 115లో, క్రీస్తు గూర్చి చెప్తూతూ, "నిత్యుడగు యాజకుడు" అని సెలవిచ్చాడు, ఇది హెబ్రీ పత్రిక యొక్క ప్రతిధ్వనియై యుంటుంది.[29] ఏది ఏమైనా, అటుతరువాతి చాలా కాలం వరకు ఈ పత్రిక పాశ్చాత్య ప్రదేశాల్లో ఆశించినంత విస్తృతంగా అంగీకరింపబడలేదు. క్రీ.శ. 393లో హిప్పో పట్టణంలో సంఘ సభ (సినాడ్) నిర్వహింపబడినంత వరకు కూడ మనము ప్రస్తుతము వాడుకొనుచున్న క్రొత్త నిబంధనలోని 27 పుస్తకములు అధికారపూర్వకంగా జాబితాలో చేర్చబడలేదు.

హెబ్రీ పత్రిక, అనేక పర్యాయాలు రోమా పట్టణ వాస్తవ్యుడైన క్లెమెంతు చేత ఉల్లేఖించి చెప్పబడినప్పటికిని లేదా పరోక్షంగా ఉదాహరించి పేర్కొనబడినప్పటికిని, పాశ్చాత్య ప్రదేశాల్లో లేఖనముగా అంగీకరింపబడటానికి ఎందుకింత ఆలస్యమయ్యిందని ఒకరు ఆశ్చర్యపడవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే, అపొస్తలిక గ్రంథకర్తృత్వము గూర్చిన రుజువు లేకపోవడమే ఇందుకు కారణమై యున్నది. ఈ పత్రిక పౌలు రోమా పట్టణంలో ఉన్నప్పుడు వ్రాయబడిన ప్రాచ్య ప్రాంతానికి (యూదయకు) పంపబడియున్ననట్లయితే, ఈ పత్రికను రచించినదెవరో రోమా పట్టణవాసులు త్వరగా మర్చిపోయియుండవచ్చు. అందువలనే క్లెమెంతు తరువాతి కాలములో ఈ పత్రిక ఉపయెగములో లేనిదయ్యింది. అంతమాత్రమే గాక, ఈ పత్రికలోని విషయాలు ప్రత్యేకించి యెరూషలేము దేవాలయము నాశనము కాకమునుపు యూదయలో అభ్యసింపబడుచుండిన యూదు మతమునకు సంబంధించినవై యుండినవనే వాస్తవాన్నిబట్టి రోమా పట్టణంలోని యూదుల చేత ఈ పత్రిక తక్కువగా ఉపయెగించుకొనబడుతూ, తక్కువగా హర్షింపబడినదై యుండవచ్చు. ఆది సంఘం మెదలైనప్పటి నుంచి హెబ్రీ పత్రిక వ్రాయబడినంత వరకు ముప్పై ఐదు సంవత్సరములు గతించిన తరువాత, ఆ మీదట క్లెమెంతు తన రచనలు చేపట్టిన నాటి వరకు మరొక ముప్పై సంవత్సరములు గడిచిపోయేలోగా, రోమా పట్టణంలోని ఆది సభ్యులలో అనేకులు మరణించియుందురు; గనుక అప్పటికే యూదా పత్రిక రచయిత గూర్చిన విషయాన్ని ఆ ప్రాంతంలోని వారందరూ సులభంగా మర్చిపోయి యుందురు. సంభవించిన సంగతి ఇదే అయినట్లయితే, రోమా పట్టణంలోని సంఘాలు హెబ్రీ పత్రిక ప్రామాణికత్వము గూర్చి సందేహాలు లేవదీస్తూ, దానికి ఇవ్వబడాల్సిన అర్థగౌరవమును ఎందురు ఇవ్వలేదో బహుశా ఇది వివరించవచ్చు.

దీనికి తారతమ్యంగా, హెబ్రీ పత్రిక పౌలు రచనయే అని ప్రాచ్య ప్రాంతంలో బహు బాగా జ్ఞాపకముంచుకొనబడింది. ఒక ఉత్తరం చేతికందినవారు తప్పకుండా దానిని రాసిందెవరో

గుర్తుచేసుకుంటారు. ఇంకా, ఒక ఉపన్యాసం కంటె, క్రమపద్ధతిలో రచింపబడిన గ్రంథమే, ప్రత్యేకించి అది నిరంతరాయంగాను, అతి జాగ్రత్తగాను అధ్యయనం చేయబడినదైనప్పుడు, జ్ఞాపకముంచుకోడానికి సులభంగా ఉంటుంది.

## హెబ్రీ పత్రిక యొక్క అదనపు ఉపయోగము

క్రీ.శ. 70లో యెరూషలేము నుంచి పలాయనము చిత్తగించిన ఇరువురి జీవితములు యూదా మతము యొక్క భవిష్యత్తును బహు గొప్పగా ప్రభావితం చేసాయి. పలాయనము చిత్తగించిన వారిలో ఒకరు, రబ్బీ యెహాన్నేన్ బెన్ జాక్కాయ్. ఈయన ఒక శవపేటికలో మెసికొనిపోబడ్డాడు, ఆ తరువాత రోమా సైనికాధికారి జనరల్ వెస్పేషియన్‌తో కూడ చేతులు కలిపి యూదు సంబంధమైన అభ్యాసాలు పునఃస్థాపితం చేయబడుటకు నాయకత్వం వహించడానికి ఏర్పాటుచేసింది ఈయనే. యూదా మత గురువులకు సంబంధించిన యూదా మతమునకు ఈయన చేసిన కార్యము చక్కని పునాది వేసింది.

ఈ విధంగా పలాయనము చిత్తగించినవారిలో, యెరూషలేములోని విశ్వసనీయమైన సంఘం కూడ ఉన్నది. యూసిబియస్ నివేదిక ప్రకారం, యేసు సెలవిచ్చిన ఆజ్ఞ నెరవేర్పుగా క్రైస్తవులు పెల్లా అనబడే ప్రవేశానికి, దెకపొలి ప్రాంతంలోని అన్యజనుల నగరానికి పారిపోయారు (మత్తయి 24:15, 16; మార్కు 13:14; లూకా 21:20, 21). దీని గూర్చి జోసీఫస్ వ్యక్తం చేసిన విధంగా, “లోకంలో ఎచ్చోటనైనను ఎదురుపడని కారణాన్నిబట్టి” రోమా సైన్యము వెళ్లిపోయినప్పుడు, ఈ క్రైస్తవులు తప్పించుకున్నారు.[30] వెస్పేషియన్ మరియు టైటస్ ఆధ్వర్యంలో రోమనులు తిరిగి రావడంతో, యెరూషలేము దేవాలయము విధ్వంసం చేయబడింది గనుక ప్రాచీన యూదు కర్మకాండలు మరియు ఆరాధనలు పూర్తిగా అంతరించిపోయాయి.

యూదు ఆరాధనా లక్షణంలోని బ్రహ్మాండమైన ఈ మార్పు, సంఘము ఇప్పుడు “దేవుని ఆలయమై యున్నదని” క్రొత్త నిబంధన బోధించుచుండిన బోధలు ప్రభావితమవడానికి కారణమయ్యింది (ఎఫెసీయులకు 2:19–22; 1 పేతురు 2:4–8). హెబ్రీ పత్రిక, క్రీ.శ. 63–67లలో ఎప్పుడో ఒకప్పుడు వ్రాయబడి యుండినట్లయితే, యెరూషలేము దేవాలయము నాశనము చేయబడినందు వలన మరియు ఆ ఆలయము వారి దృష్టిలో ఏమైయుండినదో ఆ సందర్భంలో కలిగిన నష్టమును గూర్చి యూదు క్రైస్తవులను సిద్ధపర్చడానికి చక్కని సమయోచితమైన సంగతై యుండేదే. దేవుని కటాక్షము చొప్పున, సంఘం ఎదుర్కొనుచుండిన హింసల దృష్ట్యా ప్రకటన గ్రంథం అది రచింపబడిన ముప్పది సంవత్సరముల అనంతరం ఆ సంఘాన్ని ఆదరించిన అదే విధంగా, యూదు క్రైస్తవులకు ప్రవచనాత్మకమైన ఆదరణగా హెబ్రీ పత్రిక ఉపయోగపడేదే.

## హెబ్రీ పత్రిక మరియు పాత నిబంధన ఉల్లేఖనములు

హెబ్రీ పత్రిక గ్రంథకర్త ప్రయోగించిన బైబిలు సంబంధమైన ఉల్లేఖనములను ఆయన సెప్టువజింట్ (LXX) నుంచి అనగా, క్రీ.పూ. 150 నాటికి పూర్తిచేయబడిన పాత నిబంధన యొక్క గ్రీకు అనువాదము నుంచి తీసుకున్నాడు.[31] పాత నిబంధన అంతయు దేవుని వాస్తమైన ఉచ్చరింపులై యున్నవని ఈయన దృష్టించాడు. కీర్తనలు 95:7–11 నుంచి

తీసికొనబడిన ఒక ఉల్లేఖనమును హెబ్రీయులకు 3:7, "మరియు పరిశుద్ధాత్మ యిట్లు చెప్పుచున్నాడు" అనే మాటలతో ప్రవేశపెట్టుచున్నది. పాత నిబంధనలోని కొన్ని విషయాలను "పరిశుద్ధాత్మ సూచించుచుండెనని" కూడ రచయిత చెప్పుతున్నాడు (9:8). కీర్తనలు 40:6–8లో గల మాటలు హెబ్రీయులకు 10:5–7లోని మెస్సీయాకు సంబంధించిన మాటలకు ఆరోపింపబడుచున్నవి. పాత నిబంధనలో నుంచి తీసికొనబడిన ఈ ఉల్లేఖనముల విషయంలో దైవికమైన ప్రేరేపణ గూర్చిన ఉన్నతమైన ఏ దృష్టికోణమైనను సాధ్యం కాదు.

## పుస్తకము యొక్క జాతివ్యాప్తము

హెబ్రీ పత్రిక క్రొత్త నిబంధనలోని ఇతరమైన ఏ పుస్తకంతోనైనను పోల్చబడజాలనిదై యున్నది; ఎందుకనగా, అదొక సిద్ధాంతపరమైన ప్రమాణ గ్రంథంగా మొదలవుతుంది, ఒక సుదీర్ఘ నీతిబోధక ప్రసంగంగా మారుతుంది, ఒక ఉత్తరముగా ముగుస్తుంది.[32] హెబ్రీ పత్రిక, దాని శైలిలో ప్రాచీన సమాజమందిరములో ఉపన్యసింపబడిన ఒక ప్రసంగం వంటిది, ఆలోచనల పరంపర, మరియు తర్క విధానమై యున్నదని జేమ్స్ థామ్సన్ చెప్పుచున్నాడు.[33]

## నిర్మాణాత్మక సంక్షిప్త వర్ణన

**I.** క్రీస్తు యొక్క పురుష మూర్తిత్వము (1:1–4:13)
- A. దైవికమైన స్వభావము (1)
- B. మానవ స్వభావము (2)
- C. ప్రవచనాత్మకమైన వాక్కు (3:1–4:13)

**II.** క్రీస్తు యొ క్క యాజకత్వము (4:14–10:18)
- A. ఆయన అధికారపూర్వక కృత్యము (4:14–7:28)
- B. ఆయన యాజకత్వ పనులు (8:1–10:18)
    1. నూతన ఒడంబడిక (8)
    2. ప్రాయశ్చిత్తము (9)
    3. బల్యర్పణ (10:1–18)

**III.** పనుల ఆమోదం మరియు అన్వయము (10:19–12:29)
- A. అదనపు సౌకర్యం మరియు ఆపద (10:19–39)
- B. విశ్వాస సహితమైన విజయాలు (11)
- C. అన్వయము (12)

**IV.** వ్యక్తిగతమైన తుది పలుకులు (13)

---

సూచనలు

[1]Ray C. Stedman, *Hebrews*, The IVP New Testament Commentary Series (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 9. [2]హెబ్రీ పత్రిక గ్రంథకర్త కూడ "ఫిలో తన వేదాంత విద్యనభ్యసించిన అలెగ్జాండ్రియాలోని యూదు మతమునకు చెందిన అదే పాఠశాల నుంచి" వచ్చాడని Sidney G. Sowers నమ్మాడు. ఫిలో మరియు హెబ్రీ పత్రికలో మాత్రమే సమర్థింపబడిన కొన్ని *The Hermeneutics of Philo and Hebrews* పాఠ్యాంశాలను

ఆయన LXX లో పేర్కొన్నాడు. (Sidney G. Sowers, *The Hermeneutics of Philo and Hebrews*, Basel Studies of Theology, no. 1 [Richmond, Va.: John Knox Press, 1965], 66–68.) [3]Simon J. Kistemaker, *Exposition of the Epistle to the Hebrews*, New Testament Commentary (Grand Rapids, Mich.: Baker Book House, 1984), 7. [4]Tertullian *On Modesty* 20. [5]Stedman, 10. [6]David A. Fiensy, *New Testament Introduction*, exp., The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 1994), 330. [7]"ఇచ్చట అపొస్తలుల కార్యములు 13:15లో వలెనే, 'హెచ్చరిక మాట' సుదీర్ఘ నీతిబోధక ఉపన్యాసం అనే అదే అర్థమిచ్చుచున్నట్లయితే, పత్రిక యొక్క నిర్మాణమునకు ఒక ప్రత్యేకమైన సందర్భములో చేయబడి, ముగింపులో వ్యక్తిగత వ్యాఖ్యానములను అదనంగా చేర్చుట చేత పత్రిక రూపముగా అటుతరువాత సానుకూలపర్చుకొనబడిన ఒక ప్రసంగం మూలాధారమై యుంటుందని అది సూచిస్తుందని," Donald Guthrie చెప్పాడు. (Donald Guthrie, *The Letter to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1983], 31.) [8]Eusebius *Ecclesiastical History* 6.14. [9]Ibid., 6.25. ఓరిగెన్ పౌలునే గ్రంథకర్తగా ప్రస్తావించాడు. [10]Jerome *Letters* 129.3. ఈ అనువాదం Craig R. Koester, *Hebrews: A New Translation with Introduction and Commentary*, The Anchor Bible, vol. 36 (New York: Doubleday, 2001), 27.

[11]William Leonard, *Authorship of the Epistle to the Hebrews* (Rome: Vatican Polyglot Press, 1939), 18. హెబ్రీ పత్రిక రచన వెనుక "పౌలుకు సంబంధించిన ఆలోచనలు" ఉండినవని ఈ విద్వాంసుడు దానికి అనుకూలంగా వాదించాడు. ఈయన రచించిన పుస్తకం హెబ్రీ పత్రిక యొక్క శైలి మరియు అందులోని పదముల గూర్చిన క్షుణ్ణమైన ఒక అధ్యయనమై యున్నది. [12]Ibid. [13]Thomas G. Long, *Hebrews*, Interpretation (Louisville: John Knox Press, 1997), 4. [14]Leonard, 24–26. [15]రోమా పట్టణములోని సంఘము నుంచి కొరింథు పట్టణములో ఉండిన సంఘమునకు ఒక పత్రికను (క్లెమెంతు వ్రాసిన మొదటి పత్రిక) రచించిన మొదటి శతాబ్దము ముగింపు కాలము నాటి గ్రంథకర్త, హెబ్రీ పత్రిక గూర్చి ఎరిగియుండెనని చూపించడానికి James Moffatt రోమా పట్టణ వాస్తవ్యుడైన క్లెమెంతును ఉల్లేఖించాడు. (James Moffatt, *A Critical and Exegetical Commentary on the Epistle to the Hebrews* [New York: Charles Scribner's Sons, 1924; reprint, Edinburgh: T. & T. Clark, 1952], xiii–xiv.) [16]Fiensy, 325. [17]Ibid., 325. [18] Kistemaker, 16–18. [19]William Hendriksen, *Bible Survey: A Treasury of Bible Information*, 3d. ed., rev. and enl. (Grand Rapids, Mich.: Baker Book House, 1947), 429. [20]Brooke Foss Westcott, *The Epistle to the Hebrews: The Greek Text with Notes and Essays* (London: Macmillan & Co., 1889; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), xliv.

[21]యాజకులు క్రీస్తునంగీకరించిన తరువాత వారు ఎదుర్కొనుచుండిన విషయం గూర్చి పొడిగింపబడిన ఒక ప్రకటన Guthrie, 33–34లో తెలియజెప్పబడి యున్నది. వారు "గణనకురాని వ్యక్తులయ్యారని" ఆయన వారిని వర్ణించాడు మరియు వారు తమ యాజకధర్మమునకు సంబంధించిన పనులను వెంటానే మానివేయాల్సి ఉండిందని భావించాడు, అయితే ఇది ఆవశ్యకమైన భావన కాదు. [22]Chrysostom *Homilies on the Epistle to the Hebrews* Argument 2. [23]Westcott, xxxvi. [24]Eusebius *Ecclesiastical History* 4.5. [25]Fiensy, 326. [26]మత్తయి 24వ అధ్యాయంలో యేసు అపొస్తలుల నుద్దేశించి "మీరు" అంటూ ఎడతెరిపి లేకుండా సంబోధించాడనే వాస్తవము, వారు మరియు వారి "తరములో" జీవించి యుండిన ఇతరులు ఆయన పలికిన ప్రవచనముల నెరవేర్పును చూచెదరని సూచిస్తుంది (24:34). [27]F. F. Bruce, *The Epistle to the Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), xxxv. [28]Eusebius *Ecclesiastical History* 3.3; 6.13. [29]Polycarp *Epistle to the Philippians* 12; quoted in William Leonard, 5. [30]Josephus *Wars* 2.19.1.

[31]మినహాయింపైన విషయం 10:30లో కలదు, ఇది ఒక దండాన్వయమై యుంటుంది లేదా మనకు ఈనాడు తెలియని పాత నిబంధన యొక్క గ్రీకు మూల గ్రంథ పాఠం నుంచి తీసికొనబడిన ఒక ఉల్లేఖనమై యుంటుంది. ఇది పౌలు రోమీయులకు 12:19లో ఉల్లేఖించి చెప్పిన అదే పాఠాంతరమై యున్నది. [32]Neil R. Lightfoot, *Jesus Christ Today: A Commentary on the Book of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 43. [33]James Thompson, *The Letter to the Hebrews*, The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1971), 8.

# సంక్షిప్త వర్ణన

**I. క్రీస్తు మరియు ఆయన పని (1:1–10:18)**

A. క్రీస్తు, కుమారుడు (1:1–4:13)

1. క్రీస్తు, ప్రవక్తల కంటె ఉన్నతమైనవాడు (1:1–3)
   a. దేవుడు మాటలాడాడు (1:1, 2)
   b. కుమారుని స్వభావము మరియు మహిమ (1:2, 3)
2. క్రీస్తు, దేవదూతల కంటె ఉన్నతమైనవాడు (1:4–2:18)
   a. క్రీస్తు, దేవుని కుమారుడు (1:4–14)
   b. క్రీస్తు, మానవాళి రక్షకుడు (2:1–18)
      (1) నిర్లక్ష్యము తగదను హెచ్చరిక (2:1–4)
      (2) క్రీస్తు బలియాగము మరియు ఆయన హెచ్చింపబడుట (2:5–18)
         (a) క్రీస్తు దేవదూతల కంటె తక్కువ వాడుగా చేయబడుట, మరణమును అనుభవించుట (2:5–8)
         (b) క్రీస్తు, మన రక్షణకర్త (2:9–13)
         (c) క్రీస్తు, శ్రమనొందువాడు హెచ్చింపబడుట (2:14–18)
3. క్రీస్తు, మోషే కంటె ఉన్నతమైనవాడు (3:1–4:13)
   a. క్రీస్తు, అపొస్తలుడు మరియు ప్రధాన యాజకుడు (3:1–6)
   b. క్రీస్తు యొక్క విశ్రాంతి (3:7–4:13)
      (1) హృదయ కాఠిన్యత తగదను హెచ్చరిక (3:7–19)
         (a) లేఖనానుసారమైన రుజువు (3:7–11)
         (b) ఇశ్రాయేలీయుల వైఫల్యమునకు గల కారణము (3:12–19)
      (2) ఇశ్రాయేలీయులకు ఇయ్యబడిన వాగ్దానము క్రైస్తవులకు సహితం అందుబాటులో ఉన్నది (4:1–13)
         (a) సబ్బాతు దిన విశ్రాంతిని గూర్చిన మూడు మందలింపులు (4:1–4)
         (b) సబ్బాతు దిన విశ్రాంతి నిలిచియుంటుంది (4:5–11)
         (c) క్రైస్తవుల కొరకు దేవుని వాక్యము (4:12, 13)

B. క్రీస్తు యొక్క ప్రధాన యాజకత్వము (4:14–10:18)

1. ఆయన అధికారపూర్వక కృత్యము (4:14–7:28)
   a. ప్రధాన యాజకుడుగా ఆహరోనుపై క్రీస్తుకుగల ఔన్నత్యము

(4:14–5:10)

(1) క్రీస్తు ద్వారా దేవుని సమీపించుట (4:14–16)
(2) ప్రధాన యాజకుని పాత్ర (5:1–4)
(3) క్రీస్తు మన ప్రధాన యాజకుడై యుండుటకుగల అర్హతలు (5:5–10)

b. అంతకంతకు పరిపక్వము కావలెనని ఇయ్యబడిన హెచ్చరిక మరియు మందలింపు (5:11–6:20)

(1) అలక్ష్యము వలని వైఫల్యము (5:11–14)
(2) స్వధర్మ భ్రష్టత గూర్చిన హెచ్చరిక (6:1–8)
(3) దైవికమైన వాగ్దానముల గూర్చిన అభయము (6:9–20)

c. మెల్కీసెదెకు యొక్క అద్భుతకరమైన యాజకత్వము (7:1–28)

(1) అబ్రాహాము మరియు మెల్కీసెదెకు (7:1–10)
(2) మెల్కీసెదెకు క్రమము ప్రకారమైన క్రీస్తు యొక్క ప్రధాన యాజకత్వము (7:11–22)
(3) పరిపూర్ణమైన మరియు శాశ్వతమైన క్రీస్తు యాజకత్వమునకు సంబంధించిన పని (7:23–28)

2. యాజకత్వమునకు సంబంధించిన ఆయన పని (8:1–10:18)

a. క్రీస్తు పరిచర్య యొక్క ఔన్నత్యము (8:1–13)

(1) ఆయన యొక్క నూతన పరిచర్య (8:1–5)
(a) నిజమైన గుడారములోని పరిచారకుడు (8:1, 2)
(b) అర్పించడానికి అన్నీ వున్న యాజకుడు (8:3, 4)
(c) మాదిరి ప్రకారమైన యాజకుడు (8:5)
(2) ఆయన యొక్క నూతన నిబంధన (8:6–13)
(a) శ్రేష్ఠమైన వాగ్దానములతో కూడిన నిబంధన (8:6, 7)
(b) ఉల్లంఘించబడిన నిబంధనవంటి నిబంధన కాదు (8:8, 9)
(c) మనస్సులలోను, హృదయములలోను లిఖింపబడిన నిబంధన (8:10–12)
(d) సదాకాలము వాడుకలో ఉండు నిబంధన (8:13)

b. నూతన నిబంధన యొక్క ఔన్నత్యము (9:1–28)

(1) గుడారమును గూర్చిన గుణపాఠములు (9:1–10)
(a) పరిశుద్ధ స్థలము మరియు గృహోపకరణములు (9:1, 2)
(b) అతి పరిశుద్ధ స్థలము (9:3–5)
(c) ప్రాయశ్చిత్త దినము (9:6, 7)
(d) ఆకారములు మరియు సంకేతములు మాత్రమే

(9:8–10)

(2) క్రీస్తు మరణము మరియు ప్రాయశ్చిత్తము (9:11–15)

(a) క్రీస్తు ప్రాయశ్చిత్తము యొక్క ఔన్నత్యము (9:11–14)

(b) త్యాగపూరితమైన మరణము మరియు నిత్య స్వాస్థ్యము (9:15)

(3) మరణ శాసన సంబంధమైన నూతన నిబంధనను రాసి ఉంచిన క్రీస్తు (9:16–22)

(a) ఒక నిబంధన బలమును గూర్చినదైనప్పుడు (9:16, 17)

(b) పాత నిబంధన సంబంధమైన రక్తము (9:18–20)

(c) రక్తము లేకుండా పాపక్షమాపణ లేదు (9:21, 22)

(4) క్రీస్తు, దేవుని సన్నిధానము లోనికి ప్రవేశించుట (9:23–28)

(a) పరలోక సంబంధమైన మాదిరులు (9:23, 24)

(b) యేసు ఒక్కమారే అర్పింపబడెను (9:25, 26)

(c) ఒకే మరణము ఆ తరువాత తీర్పు (9:27, 28)

c. క్రీస్తు బల్యర్పణ యొక్క ఔన్నత్యము (10:1–18)

(1) బల్యర్పణలు చేయబడిన స్థలము (10:1–10)

(a) అవి ఒక ఛాయయై యుండినవి (10:1, 2)

(b) అవి ఒక జ్ఞాపకమై యుండినవి (10:3, 4)

(c) అవి నిజమైన బల్యర్పణకు ముందటి సూచనయై యుండినవి (10:5–7)

(d) అవి మొదటి నిబంధనయై యుండినవి (10:8–10)

(2) క్రీస్తు చేత పరిశుద్ధపరచబడుట (10:11–18)

(a) క్రీస్తు, ఆసీనుడైయున్న మన ప్రభువు (10:11, 12)

(b) క్రీస్తు, కనిపెట్టుచున్న మన ప్రభువు (10:13, 14)

(c) క్రీస్తు, మన సంపూర్ణ ప్రాయశ్చిత్తము (10:15–18)

**II.** విశ్వాస సహితమైన నడక (10:19–13:25)

A. విశ్వాసము, “ఒక నూతనమైన మరియు సజీవమైన మార్గము” (10:19–12:29)

1. దేవుని సమీపించుటకుగల ఉన్నతమైన అందుబాటు (10:19–39)

a. ఆత్మవిశ్వాసము కలిగియుండుటకు గల కారకము (10:19–25)

b. హెచ్చరిక: మరణమును తెచ్చు పాపము (10:26–31)
c. జ్ఞాపకముంచుకొనవలెనని మందలించుట (10:32–39)
2. క్రియలలో కనిపించు విశ్వాసము (11:1–40)
a. విశ్వాసమును గూర్చిన వివరము (11:1)
b. విశ్వాసమును గూర్చిన ప్రదర్శనము (11:2, 3)
c. నీతిమంతుల గూర్చిన సుస్పష్టమైన వర్ణన (11:4–7)
d. విశ్వాసుల తండ్రి (మరియు తల్లి) (11:8–12)
e. వీరు దేవుని వాగ్దాన ఫలమును పొందనప్పటికిని, విశ్వసనీయమైనవారై యుండిరి (11:13–16)
f. శ్రమల చేత పరీక్షింపబడిన విశ్వాస వీరులు (11:17–29)
g. ఇశ్రాయేలు మరియు రాహాబు యొక్క విశ్వాసము (11:30, 31)
h. విశ్వాసము చేత విజయీభవులైన విశ్వాస విషయంలో శ్రమనొందిన వీరులు (11:32–38)
i. విశ్వాస వీరులందరి గూర్చిన సారాంశము (11:39, 40)
3. విశ్వాసమునకు గల తలదన్ను శక్తి (12:1–29)
a. క్రీస్తు మన విశ్వాసమునకు కర్త (12:1–3)
b. దేవుని పిల్లలముగా పాటించాల్సిన క్రమశిక్షణ (12:4–11)
c. దేవుని కృపను వెదకుచు, విశ్వాస సహితమైన జీవితము జీవించుటకైన ప్రోత్సాహము (12:12–17)
d. సీనాయి పర్వత మహిమకును, సీమోను / “పరలోక యెరూషలేము” యొక్క అతి గొప్ప మహిమకును మధ్య గల తారతమ్యము (12:18–24)
e. చివరి హెచ్చరిక: దేవుని తృణీకరించుట అపాయకరము (12:25–29)

B. ముగింపు మందలింపులు (13:1–25)
1. ప్రేమగలవారై యుండుటకు జ్ఞాపకముంచుకొనుడి (13:1–6)
2. పూర్వ నాయకులను మరియు మన ప్రధాన యాజకుని గుర్తుచేసుకొనుడి (13:7–16)
3. వర్తమానకాల నాయకుల క్రింద మరియు ఇతరుల కొరకైన ప్రార్థనలలో నిలిచియుండుడి (13:17–19)
4. దేవుని చేరుకొనుడి మరియు సహోదరుల యొద్దకు వెళ్లుడి (13:20–25)